ఈనాడు విశాఖపట్నం

బుధవారం 18 జనవరి 2017

# విద్యార్థులు లక్ష్యాలను సాధించాలి

ఏయూ ప్రాంగణం : తెలివితేటలకు శ్రమ తోడైతే విద్యార్థులు తిరుగులేని రీతిలో తమ లక్ష్యాలను సాధించగలుగుతారని ఇన్ఫో ఎడ్జ్ కంపెనీ సిఇఒ హితేష్ ఒబెరోయ్ అన్నారు. ఐఐఎం విశాఖ పట్టణం మూడో వ్యవస్థాపక దినోత్సవం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న హితేష్ ఒబెరోయ్ మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. గత పదేళ్లలో భారతదేశంలో కంపెనీల ఏర్పాటు, కొత్త పరిశ్రమల స్థాపనకు ఉన్న అవకాశాలు తదితరాలను హితేష్ వివరించారు. విశాఖ ఐఐఎం విద్యార్థులు పారిశ్రామిక వేత్తలు కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అంద జేశారు. ఐఐఎం ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఐఐఎం విశాఖ ఇన్‌ఛార్జి డైరెక్టర్ ఆచార్య ఆర్.శ్రీనివాసన్, నోడల్ అధికారి ఎల్.ఎస్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.



వేడుకలు ప్రారంభిస్తున్న ఇన్ఫోఎడ్జ్ సిఇఒ హితేష్ ఒబెరోయ్